స్థాపితం : 1930
LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM
స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు
జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి




# జమీన్ రైతు




సంపుటి : 78 సంచిక 7 16-2-2007 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-

# శాసనమండలి ఎన్నికల సందడి

ఎప్పెడెప్పుడా అని ఆశగా, ఆరాటంగా ఎదురు చూస్తుండిన శాసన మండలి ఎన్నికలు దగ్గరకు వచ్చేశాయి. పట్టభద్రులు, ఉపాధ్యాయులు, స్థానిక సంస్థలకు నామినేషన్ల ప్రక్రియ కూడా ప్రారంభం కానుంది. శాసనసభ నియోజక వర్గాలకు మాత్రం మరొక మూడు వారాలు గడువు వుంది. అన్ని స్థాయిల


సివి సుడి తిరిగేనా?

లోని రాజకీయ వర్గాలలో ఇప్పుడిదే చర్చ. వేరొక అంశమే ప్రస్తావనకు రావడం లేదు.

రాజధాని అంత ఉధృత స్థాయిలో కాకపోయినా నెల్లూరు జిల్లాలో కూడా శాసన మండలి కలకలం జోరుగానే వుంది. అయితే అది కాంగ్రెస్ పార్టీకి మాత్రమే పరిమితం. అయితే శాసన సభ వలె సాఫీగా నడిచే ఎన్నికలు కావివి. అంతా డొంక తిరుగుడు. పట్టభద్రులకు సంబంధించి నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు జిల్లాలు మూడింటికీ కలిపి ఒకే ఒక అభ్యర్థికి అవకాశం. ఉపాధ్యాయుల స్థానం కూడా అంతే – మూడు జిల్లాలతో కల్సి వుంటుంది. స్థానిక సంస్థలకు సంబంధించి మాత్రం జిల్లా నుంచి నేరుగా ఒకరికి అవకాశం లభిస్తుంది. శాసనసభ స్థానాలకు జిల్లా అనే పరిమితి లేదు. మొత్తం 31 స్థానాలకు ఏ జిల్లా వారైనా ఎంపిక కావచ్చు. గవర్నర్ చేత నామినేట్ అయ్యే వారి విషయమూ అంతే. ఆ 12 మందికి కూడా జిల్లా హద్దులు లేవు.

స్థానిక సంస్థలలో జడ్పీటిసి, ఎమ్పీటిసి సభ్యులు, మునిసిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, జిప ఛైర్మన్, మునిసిపల్ ఛైర్మన్, మేయర్ ఓటర్లుగా వుంటారు. జిల్లాలో ఈ స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీదే మెజార్టీ. అందువల్ల తెలుగుదేశం పార్టీ నుంచి ఈ స్థానానికి పోటీ వుండక పోవచ్చు. ఏకగ్రీవంగా కాంగ్రెస్ వాది గెలుపొందే వీలుంది. పట్టభద్రుల స్థానానికి మూడు జిల్లాల నుంచి అభ్యర్థులు పోటీ పడుతున్నారు. దాదాపుగా అన్ని పార్టీల నుంచి అభ్యర్థులున్నారు. పదిహేను మంది వరకు ఆరాట పడుతున్నారు. నామినేషన్ల నాటికి ఎందరు నిలుస్తారో తెలియదు. ఉపాధ్యాయుల స్థానానికి కూడా పోటీ తీవ్రంగానే వుంది.

## జిల్లాకిద్దరికి అవకాశం

కాంగ్రెస్‌కు సంబంధించి నెల్లూరు జిల్లాకు ఇద్దరికి ఎమ్మెల్సీ భాగ్యం వుందని ఒక అంచనా. స్థానిక సంస్థల నుంచి ఒకరికి, శాసనసభ నుంచి ఒకరికి అవకాశం ఇస్తారని భావిస్తున్నారు. ఇవి రెండూ ఏకగ్రీవ స్థానాలే. ముఖ్యమంత్రి ఎవరి పేరు చెప్తే, వారికి

తొరవ 14వ పేజీలో









# నెల్లూరు ముచ్చట్లు

## లక్ష్మీరెడ్డి రౌడీమేళా!

పాత ఎస్పీ కె.శ్రీనివాసరెడ్డి పేరు వింటే రౌడీషీటర్ల వెన్నులో వణుకు పుట్టేది. తర్వాత వచ్చిన ఎస్పీలు రూపులో గాని, మాటతీరులో గాని కాఠిన్యం లేనివారు కావడం, రౌడీషీటర్లను పట్టించుకోక పోవడంతో వీరంతా రెచ్చిపోతున్నారు. రౌడీలకు ఏదో ఒక రాజకీయ పార్టీ అండదండలుండడంతో ఎస్ఐలను సైతం లెక్కచేయనంతగా ఎదిగిపోయారు. నెల్లూరు నగరంలో రెచ్చిపోతున్న రౌడీల గుర్చి సమాచారం తెలుసుకొన్న లక్ష్మీరెడ్డి 11తేది పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో రౌడీమేళా పెట్టారు. రౌడీలు, పోలీసులు, ఎస్ఐ, సిఐ, డిఎస్పీలందరిపై కన్నెర జేయడంతో పాటు కడప నాటు భాషలో బూతులు తిట్టారు. ఈ పరిణామానికి అందరూ ఆశ్చర్యపోయారు. రౌడీషీటర్లందరినీ వరుసగా నిలబెట్టిన ఎస్పీ నాకొడకల్లారా... యూనిఫారం వుందనుకొంటున్నారా... చచ్చిందనుకొంటున్నారా? మంచిగా బతకాలనుకుంటే మారండి. లేకుంటే నేనే మీకు మరణశాసనం రాయాల్సి వస్తుందన్నారు. లీలామోహన్ అనే రౌడీషీటరు జనం వద్ద నుంచి డబ్బు వసూలు చేస్తున్న విషయాన్ని ప్రస్తావిస్తూ కాసింత ఘాటుగానే ప్రతిస్పందించారు. రౌడీషీటర్ అనేది బిరుదా... అని చమత్కరిస్తూ మారను ఇదే చివరి అవకాశమన్నారు. కిరాయి తీసుకొని కావలి పట్టపుపాళెంలో బాంబులు వేసిన రౌడీషీటరు గొల్లభాస్కర్‌ను మారకుంటే పైకెళ్లి పోతావని హెచ్చరించి, 20 నిమిషాలు గోడకుర్చీ వేయించారు. ఒంటరిగా వెళ్లే మహిళలను బెదరించి దోచుకొనే బాలాజీనగర్ రౌడీషీటర్ ఎర్రబల్లి వురఫ్ సుబ్రహ్మణ్యంను ఇంకా ఎన్‌కౌంటర్ చేయకుండా ఎందుకున్నావని ఆ స్టేషన్ ఎస్ఐను ప్రశ్నించారు.

రౌడీయిజానికి దూరంగా వున్న వారి చరిత్ర పరిశీలించి షీట్లు తొలగిస్తానని ఎస్పీ హామీ ఇచ్చారు.

## మార్కెట్ నాగేశ్వరరావు రాలేదు

నెల్లూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో 11తేది ఎస్పీ నిర్వహించిన రౌడీమేళాకు నగరంలోని అతిపెద్ద రౌడీషీటరు మార్కెట్ నాగేశ్వరరావు డుమ్మాకొట్టాడు. నాగేశ్వరరావు ఆ రోజు చెన్నైలో గడిపినట్లు సమాచారం. సింగిల్ నెంబర్లాట డాన్‌లు చర, సింగ్, రూప్‌కుమార్‌లు ఈ మేళాకు గైర్హాజరయ్యారు. ఈ విషయమై సిఐ రాంబాబును ఎస్పీ మందలించారు. కొత్త డిఎస్పీ పద్మనాగేశ్వరరావును రోడ్లపై తిరగమని ఎస్పీ సలహా ఇవ్వడం కొసమెరుపుగా చెప్పుకోవచ్చు.

## ఈశ్వర్ దొరికాడు!

నెల్లూరు, ప్రకాశం, కడప జిల్లాల జనశక్తి కార్యదర్శి ఈశ్వర్ వురఫ్ వరప్రసాద్‌ను చిత్తూరు జిల్లా పోలీసులు తిరుమల పద్మావతి అతిథి గృహంలో అరెస్ట్ చేశారు. జనశక్తి నాయకులు ఇక్కడ సమావేశమవుతున్నట్లు ముందుగా అందిన సమాచారం మేరకు వీరిని అరెస్ట్ చేసినట్లు తెలిసింది. ఈశ్వర్ గూడూరు డివిజన్‌ను తన కేంద్ర స్థానం చేసుకొని కార్యకలాపాలన్నీ నిర్వహించేవాడు. జనశక్తి పేరిట కాంట్రాక్టర్లు, అధికారులు, రాజకీయ నాయకులను బెదిరించి వసూళ్లు చేసేవాడని ప్రతీతి. దక్కిలి తెలుగుదేశం నేత రమణారెడ్డి హత్యకేసు, కందలేరు వద్ద పొక్లెయిన్ దగ్దం చేసిన కేసులో నిందితుడు. ఈశ్వర్‌ను నెల్లూరుకు తీసుకొచ్చి విచారణ చేయాలని పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు.

## రంగడి చెంత వెంకటేశ్వరుడు

నెల్లూరు రంగనాథ స్వామి దేవస్థాన ప్రాంగణంలో కొత్తగా కట్టిన ప్రసన్న వెంకటేశ్వరస్వామి నూతన ఆలయ బింబ ప్రతిష్టా మహా సంప్రోక్షణ కార్యక్రమం 22తేది జరుగుతుంది. సంతపేటలోని గుమ్మిడేల ట్రేడర్స్ అధినేత గుమ్మిడేల వెంకటరమణయ్య ఏర్పాటు చేసిన ట్రస్ట్ తరపున 60 లక్షలు వెచ్చించి ఈ ఆలయాన్ని నిర్మించారు. మహా సంప్రోక్షణ కార్యక్రమంలో త్రిదండి చిన్నజియ్యర్ స్వామి పాల్గొంటున్నారు. నెల్లూరీయులను ఈ కార్యక్రమానికి తరలి రమ్మంటున్నాడు గుమ్మిడేల వెంకటరమణయ్య.

## రత్నం హైస్కూల్ విద్యార్థి ఘనత

హిప్ ఫౌండేషన్ వారు జనవరి 28తేది నిర్వహించిన రాష్ట్ర స్థాయి మ్యాథ్స్ అండ్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో నెల్లూరు లక్ష్మీపురంలోని రత్నం హైస్కూల్‌లో తొమ్మిదో తరగతి చదివే శివప్రియ టాపర్‌గా నిలిచింది. విద్యార్థినికి టెస్ట్ నిర్వాహకులు గోల్డ్‌మెడల్ బహుకరించారని హైస్కూల్ డైరెక్టర్ శ్రీమతి రమా వేణుగోపాల్ చెప్పారు.

## డాక్టర్ ప్రేమసాగర్‌రెడ్డి వితరణ

నెల్లూరీయుడు, అమెరికాలోని కాలిఫోర్నియాలో వుంటున్న డాక్టర్ ప్రేమసాగర్‌రెడ్డి ఇందిరమ్మ పథకానికి 27 లక్షల రూపాయలు విరాళంగా అందించారు. డాక్టర్ ప్రేమసాగర్‌రెడ్డి స్వగ్రామం వెంకటాచలం మండలం నిడిగుంటపాళెం. గ్రామంలో 458 మంది పేదలకు ఇందిరమ్మ పథకంలో భాగంగా ఇళ్లను కట్టిస్తారు. విరాళం మొత్తాన్ని ప్రేమసాగర్‌రెడ్డి ప్రతినిధి 12తేది జిల్లా కలెక్టర్ రవిచంద్రకు అందించారు. ఇంతకుముందు ప్రేమ్‌సాగర్‌రెడ్డి ప్రభుత్వ హాస్టళ్లలో మౌలిక సదుపాయాల కల్పన కోసం ఐదు లక్షల రూపాయలను విరాళంగా కలెక్టర్‌కు ఇచ్చారు.

## రైతులకు పరిహారం

కృష్ణపట్నం వద్ద ఏపి జెన్‌కో నిర్మింప తలపెట్టిన 1600 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన కేంద్రం కోసం జరిపిన 241 ఎకరాల భూసేకరణకు గాను 154 మంది రైతులకు 16.93 కోట్ల రూపాయలను 12తేది ముత్తుకూరు ఎమ్మార్వో కార్యాలయంలో అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రవిచంద్ర, సర్వేపల్లి ఎమ్మెల్యే ఆదాల ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. ఎకరాకు ఏడు లక్షల రూపాయల చొప్పున పరిహారంగా ఇచ్చారు.

## అత్యాధునిక వసతులతో సిరి నివాస్ అపార్ట్‌మెంట్

నెల్లూరు బాలాజీనగర్ మెయిన్ రోడ్డులో అత్యాధునిక వసతులతో సిరి నివాస్ అపార్ట్‌మెంట్‌ను ప్రీమియర్ కన్‌స్ట్రక్షన్స్ కట్టింది. నేటి కాలానికి తగినట్లు అన్ని సౌకర్యాలు,' వాస్తు, అత్యాధునిక టెక్నాలజీతో అందుబాటు ధరలతో త్రీ బెడ్‌రూమ్ ప్లాట్లు అమ్ముతున్నట్లు కన్‌స్ట్రక్షన్స్ అధినేత సుబ్బారావు చెప్పారు.

## టివిఎస్ చౌల్ట్రీలో కర్మక్రతువుల సత్రం

నెల్లూరు ట్రంకురోడ్డులోని తిప్పరాజు వెంకటసుబ్బయ్య సత్రంలో

తొరవ 16వ పేజీలో


స్వర్ణభారత్ ట్రస్ట్
వెంకటాచలం



సింహపురీయులకు
స్వర్ణభారత్ ట్రస్ట్ అందిస్తున్న మరో సువర్ణ అవకాశం

అనతికాలములో అసమాన ప్రతిభావిశేషాలు కనబరిచి
యోగ శిక్షణ ద్వారా దేశవ్యాప్తంగా సంచలనం ... సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తున్న యోగ గురువు
హరిద్వార్ పతంజలి విశ్వవిద్యాలయం వ్యవస్థాపకులు శ్రీ బాబా రామ్‌దేవ్‌జీ మహరాజ్
స్వర్ణభారత్ ఆహ్వానంపై జిల్లాకు విచ్చేస్తున్నారు.



సభాధ్యక్షులు
శ్రీ ఎం. వెంకయ్యనాయుడు గారు

పని ఒత్తిడి, మానసిక ఒత్తిడి, మారుతున్న జీవనశైలి, పడిపోతున్న ప్రమాణాలు..
ఈ సందర్భంగా మానసిక, శారీరక సంతులనం సంప్రాప్తింపజేసే యోగ, ధ్యానం అందరికి ఎంతో అవసరం.

ఫిబ్రవరి 21 బుధవారం ఉ॥ 6 గం॥ నుండి 7-30 వరకు వి.ఆర్.కళాశాల మైదానంలో
శ్రీ బాబా రామ్‌దేవ్‌జీ మహరాజ్ యొక్క యోగ ప్రదర్శన - ప్రాశస్త్య వివరణ

పాల్గొనువారు ఉ॥ గం॥ 5-45 ని॥లకు వి.ఆర్.సి ప్రాంగణమునకు చేరుకోవాలి. కూర్చోటానికి అవసరమైన చాప / దుప్పటి తెచ్చుకోవాలి.



సౌజన్యం :
శ్రీ వేమిరెడ్డి ప్రభాకర రెడ్డి

అందరికీ ఆహ్వానం

చలసాని రమేష్‌కుమార్, ట్రస్టి, శ్రీమతి దీపావెంకట్, ట్రస్టి

ఫిబ్రవరి 20 సా॥ 4 గం॥లకు స్వర్ణభారత్ ప్రాంగణంలో యోగ ప్రాశస్త్యం -అవశ్యకత పై మార్గదర్శనం చేస్తారు. ఆహ్వానితులకు మాత్రమే ఈ కార్యక్రమం పరిమితమైనందున ఎ. శ్రీధర్ 9440446007
శ్రీ రామ్‌దేవ్‌జీని దగ్గరగా కలవడం యోగాసంబంధిత అనుమానాలు తీర్చుకోవడంపట్ల ఆసక్తి ఉన్నవారు 'స్వర్ణభారత్'లో ముందుగా సంప్రదించి ఆహ్వానం పొందాలి. సి.హెచ్. జనార్ధనరాజు 9440425225

# పార్కింగ్ వ్యాపారం భలే! భలే!!

కారులో తిరగాలని ఎవరికైనా వుంటుంది. గతంలో ఉన్నత స్థాయి వర్గాలకు మాత్రమే అందుబాటులో వుండే కార్లు సరళీకృత ఆర్థిక విధానాల వల్ల మధ్యతరగతి ప్రజలకు కూడా



అందుబాటులోకి రావడంతో వీటి వినియోగం పెరిగింది. స్టేటస్ సింబల్‌గా వుండే కార్లు నేడు నిత్య వినియోగ వస్తువులయ్యాయి. ఈ పరిస్థితుల్లో పార్కింగ్ అనేది కారు యజమానులకు పెద్ద సమస్యగా మారింది. రోజు రోజుకు పెరిగిపోతున్న జనాభా, ట్రాఫిక్ మూలంగా కారు పార్కింగ్ చేసుకొనేందుకు స్థలం లేక కొనగలిగిన శక్తి, స్తోమత వుండి కార్లు కొనలేక అనేక మంది ఇబ్బందులు పడేవారు. కారు యజమానుల సమస్యను తీరుస్తున్నాయి నగరంలోని పే పార్కింగ్ సెంటర్లు. ముంబాయి, బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్ వంటి

తొరవ 14వ పేజీలో

# తారలు దిగివచ్చిన వేళ...

ఆకాశంలో వుండే చందమామ, నక్షత్రాల అందాలను చూడను ఇష్టపడని వారెవరు? అటువంటి నక్షత్రాలు, చందమామ మన ఇంటికి వస్తే... "తారలు దిగి వచ్చిన వేళ" పాట పాడు కొన్నంత ఆనందంగా వుంటుంది కదూ! రాత్రివేళల్లో ఆకాశంలో వుండే తారలు, చంద్రుడ్ని పెయింటింగ్‌తో ఇంటి శ్లాబ్‌పై వేసుకొనే సౌకర్యం ఇప్పుడు అందుబాటులో వుంది. దీనిని ఇంటి శ్లాబ్ సైజును బట్టి పెయింట్ చేయడం జరుగుతుంది. రేడియం పెయింట్లతో తారలు, చంద్రుడు, ఇతర గ్రహాలు బొమ్మలు వేస్తారు. రాత్రి సమయాల్లో లైట్లు ఆర్పిన తర్వాత శ్లాబ్‌పై వేసిన పెయింటింగ్ రేడియంతో వేయడం వల్ల వెలుగు, జిలుగులతో నిజంగా ఆకాశాన్ని చూస్తున్నట్లు, అక్కడే నిద్రిస్తున్న రీతిలో మనసును ఆహ్లాద పరుస్తాయి. లైట్లు వేసినప్పుడు పెద్దగా కనపడని వెలుగులు దీపాలు ఆర్పిన తర్వాత మాత్రం తమ అందచందాలను చూపెడుతూ పిల్లలను, పెద్దలను ఆకట్టుకొంటాయి. గతంలో పెద్ద పెద్ద నగరాల్లో మాత్రమే అందుబాటులో వుండే ఈ పెయింట్స్ ఇప్పుడు నగరంలోనూ



అందుబాటులోకి తెచ్చారు పెయింటర్స్. ప్లానిటోరియం ఎఫెక్ట్స్ పేరుతో పిలిచే ఈ పెయింటింగ్స్ పలువురిని విశేషంగా ఆకర్షిస్తున్నాయి. రకరకాల పెయింట్లు, డిజైన్లను బట్టి ఇవి అడుగు యాభై రూపాయల నుండి వెయ్యి రూపాయల వరకు ఖర్చవుతుంది. తారలు, చంద్రుడు ఇంటి పైకప్పుపై కొలువు దీరాలనుకునే వారు ప్లానిటోరియం ఎఫెక్ట్స్ పెయింటింగ్‌ని చేయించుకున్నట్లయితే ఇల్లంతా ఆకాశమవుతుంది. ముఖ్యంగా బెడ్‌రూంలలో ఈ పెయింట్ వేయించుకొని మంచంపై పడుకొన్న వెంటనే నిజంగా ఆకాశం ఇంటి కప్పు పైకి వచ్చేస్తుంది.

# ఇదో సరస్వతీ నిలయం

పుస్తకాల దుకాణాలు ఎన్నెన్నో వెలుస్తుంటాయి.- కానీ పుస్తకాల విక్రయంలో తనకంటూ ప్రత్యేకతను పొంది ప్రజలకు అవసరమైన పుస్తకాలను అందిస్తోంది వెంకట్రామా అండ్ కో. 1946లో నెల్లూరు ఎబిఎం హాస్పిటల్ వద్ద వెంకట్రామా అండ్ కో కంపెనీ



ఏర్పాటయ్యింది. ఏలూరులో 1904లో వెంకటరావు దంపతులు వెంకట్రామా అండ్ కోను స్థాపించి, రాష్ట్ర వ్యాప్తంగా పదహారు జిల్లాల్లో దీన్ని ఏర్పాటు చేశారు. నెల్లూరులో వెంకట్రామా అండ్ కోలో ఉద్యోగిగా వున్న శ్రీపతి జానకిరామయ్య నిస్వార్థ సేవ, నిజాయితీలను చూసి ఆయనకే దాన్ని అప్పగించారు. ఆనాటి నుంచి జానకిరామయ్య దీనికి యజమాని అయ్యారు. అప్పటి నుంచి జిల్లాలో పుస్తకాల దుకాణాల్లోనే ప్రత్యేకత కలిగిన దుకాణంగా దీన్ని తీర్చిద్దారు. జిల్లా గ్రంథాలయ ఉద్యమంలోనూ ఆయన తనవంతు సహకారం అందించి పుస్తకాల ద్వారా ప్రజలకు విజ్ఞానాన్ని అందించాలనే లక్ష్యంతో ఆ దిశగా తనవంతు పాత్ర పోషించారు. జానకిరామయ్య తదనంతరం ఆయన కుమారులు శ్రీపతి ప్రసాద్, శ్రీనివాసులు, సత్యనారాయణలు దీన్ని నిర్వహిస్తున్నారు. వావిళ్ల ప్రచురణలు, రామకృష్ణమఠం, సుఖబ్రహ్మానందాశ్రమం, తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచురణలు, ఉపనిషత్తులు, సంస్కృత, రామా

తొరవ 14వ పేజీలో




శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి
మాజీ ముఖ్యమంత్రివర్యులు, ఎమ్పీ విశాఖపట్నం

జన్మదిన శుభాకాంక్షలు

మా పెద్దాయన
శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి గారికి
72వ పుట్టిన రోజు
శుభాకాంక్షలు



ఉదయగిరి నరసింహులుగౌడ్
ప్రధాన కార్యదర్శి
పిసిసి బిసి సెల్



కనకట్ల రఘురామ్‌ముదిరాజ్
కార్యదర్శి, పిసిసి బిసి సెల్
ఉపాధ్యక్షుడు, జిల్లా ముదిరాజ్ మహాసభ
ఉపాధ్యక్షుడు 93 బిసి కులాల ఐక్య వేదిక



టి.బాలసుధాకర్
మాజీ డివిజన్ చైర్మన్,
నెల్లూరు మునిసిపాలిటి



శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి
విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు

మీ జన్మదినం మాకు పర్వదినం

ప్రజాభ్యుదయ పథంలో అలుపెరగని బాటసారి
రాజకీయ సమరాంగణాన భీష్ముడంతటి వారు
జన సమస్యా పరిష్కారంలో విశ్రాంతి కోరని జనహితులు
మాజీ ముఖ్యమంత్రి, విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు

శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి గారికి
జన్మదినోత్సవ శుభాకాంక్షలు.



M. ప్రవీణ్‌కుమార్‌రెడ్డి
జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్, నెల్లూరు

Registered : RN 1156 / 57

No. PLG / NL / 9 - 8 / 06



## ఎన్నో ఊసులు... ఎన్నెన్నో బాసలు!



ప్రేమికుల దినోత్సవం సందర్భంగా నెల్లూరు చిల్డ్రన్స్ పార్కులో ప్రేమికుల సందడి.

## నెల్లూరు ముచ్చట్లు

3వ పేజీ తరువాత

అర్థాంతరంగా ఆగిపోయి వుండిన అపర కర్మకతువుల సత్రాన్ని కొత్తగా ఛైర్మన్ బాధ్యతలు తీసుకొన్న ఫిజీషియన్ డాక్టర్ సర్వేపల్లి అజయ్‌కుమార్ స్వంత నిధులతో పూర్తి చేయించారు. దీన్ని 11తేది ఎమ్మెల్యే వివేకానందరెడ్డి ప్రారంభించారు. డాక్టర్ పిఎస్ఆర్‌కె మూర్తి, కార్పొరేటర్ ఆనం జయకుమార్‌రెడ్డి, నగరంలోని బ్రాహ్మణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### జూబ్లీ ఆస్పత్రిలో వాటర్‌కూలర్

నెల్లూరు మద్రాస్ బస్టాండ్ వద్ద గల జూబ్లీ హాస్పిటల్‌కు 50వేల రూపాయల స్వంత నిధులు వెచ్చించి రాష్ట్ర వైద్య ఆరోగ్య మౌలిక సదుపాయాల సంస్థ డైరెక్టర్ శ్రీధర్‌రెడ్డి వాటర్‌కూలర్ కొనిచ్చారు. వాటర్‌కూలర్‌ను 10తేది జిల్లా కలెక్టర్ రవిచంద్ర ప్రారంభించారు.

PSK

Contact: 98487 95544, 98497 95533



ఓం మా కష్టమర్ దేవుళ్ళకు శుభవార్త!

కుటుంబ సమేతంగా విచ్చేసి ఆనందంగా భోజనము చేయుటకు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఎక్కువ సీటింగ్ కెపాసిటి ఏర్పాటుచేసి తేది 9-2-07 శుక్రవారం నుండి మురళీకృష్ణ 70 ఎ/సి ఫ్యామిలీ రెస్టారెంట్‌ని ప్రారంభించిన శుభ సందర్భంగా మా ఆత్మబంధువులైన నెల్లూరు జిల్లా ప్రజలందరికీ తెలియ జేయుటకు ఆనందిస్తున్నాము.

ఎల్లప్పుడు మీ ఆధరాభిమానాలు కోరుతూ..
మీ 'మురళీకృష్ణ' గోపాలయ్య



మురళీకృష్ణ 70 ఏ.సి. ఫ్యామిలీ రెస్టారెంట్ (వెజ్ & నాన్ వెజ్)

మద్రాసు బస్టాండు దగ్గర, నెల్లూరు. ఫోన్ : 2327522. సెల్: 9849177522

*ఆహారమే ఆరోగ్యం *ఆరోగ్యమే ఆనందం

రాజశేఖర్‌రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పధాన పయనిస్తుంది!
జనార్ధనరెడ్డి గారి చేయూతతో నెల్లూరు జిల్లా పారిశ్రామికాభివృద్ధి పరుగులు తీస్తుంది!!



ఎంత ఎత్తుకు ఎదిగినా పుట్టిన జిల్లాను మరవక
ముఖ్యమంత్రి, పారిశ్రామికవేత్తలను ఒప్పించి
జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తూ
ఈ మూడు నెలల్లో .... మేనకూరు, చింతవరం గ్రామాల్లో
టెక్స్‌టైల్ పార్కులతో బీడు భూములను పసిడి భూములు చేశారు
వేలాది కుటుంబాల్లో వుపాధితో వెలుగులు నింపారు
లండన్ పారిశ్రామికవేత్త లార్డ్ స్వరాజ్‌పాల్‌ను
కృష్ణపట్నంలో ఫౌండ్రీ పెట్టను ఒప్పించారు.
ఇంకెన్ని అభివృద్ధి ప్రణాళికలు మీ మదిలో వున్నాయో... ఊహించడం కష్టం.
మీరు చేసిన... చేయబోతున్న సాయాలను జిల్లా ప్రజలు మరవరు.
నిరంతరం జేజేలు పలుకుతూ మీ వెంటే వుంటారు.
మీ జన్మదినోత్సవాన శుభాకాంక్షలతో...

శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి
మాజీ ముఖ్యమంత్రివర్యులు, ఎమ్పీ, విశాఖపట్నం



చాటాటి నారాయణరెడ్డి
డిసిసిబి అధ్యక్షులు, నెల్లూరు



వై. హర్షవర్ధన్‌రెడ్డి
మాజీ మండలాధ్యక్షులు, సూళ్ళూరుపేట



దేవారెడ్డి సుధాకర్‌రెడ్డి
AMC డైరెక్టర్, సూళ్ళూరుపేట

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.